సాక్షి నంద్యాల

ఆదివారం | 9 | ఫిబ్రవరి | 2025



పోటెత్తిన భక్తులు

బేతంచెర్ల: మద్దిలేటి నరసింహస్వామి ఆలయానికి శనివారం సందర్భంగా భక్తు లు పోటెత్తారు. భక్తుల వివిధ సేవలు నిర్వహించుకోవడంతో ఒకేరోజు రూ.5.29 లక్షల ఆదాయం వచ్చింది.



నృత్యనీరాజనం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ నిత్యకళా రాధన వేదికపై శనివారం విజయనగరం రమేష్, వారి బృందం సభ్యులు పలు శైవగీతాలకు చేసిన సంప్రదాయ నృత్యం భక్తులను అలరించింది.



..నిర్బంధించడం దారుణం

ప్రశ్నించే గళాలను నిర్బంధించడం దారుణమని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరసవి ల్లి కృష్ణ అన్నారు. కర్నూలులో విరసం సాహిత్య పాఠశాల శనివారం ప్రారంభమైంది. 8లో▸

న్యూస్‌రీల్

సాధనతోనే క్రీడల్లో రాణింపు

నంద్యాల(న్యూటౌన్): క్రీడల్లో సాధనతోనే రాణిం చగలుగుతారని ఏపీ చెస్ అసోసియేషన్ అధ్య క్షుడు రవికృష్ణ, సెక్రటరీ రామసుబ్బారెడ్డి అన్నారు. ఆ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి బాల, బాలికల జట్టును శనివారం ఎంపిక చేశారు. నెరవాటి పాఠ శాల ఆవరణలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి సౌజన్యం తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వంద మంది చదరంగం క్రీడాకా రులు హాజరయ్యారన్నారు. ఈ క్రీడ మేధస్సుకు పదును పెడుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీ చెస్ అసోసియేషన్ నాయకులు పర్రైతుల్లా, నిజా ముద్దీన్, రమేష్, నాగరాజు, వరప్రసాద్, కోశా ధికారి నాగశ్రీనివాస్, సుజాత, రాజా చక్రవర్తి, ఓబులేసు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు

నంద్యాల(అర్బన్): ఎన్టీ రామారావు శత జయం తి వేడుకలను పురస్కరించుకొని 8, 9, 10 తరగతుల బాల బాలికలకు పదవ జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు పట్టణ చిత్ర కారుడు చింతలపల్లె కోటేష్ తెలిపారు. స్థానిక వివేకానంద ఆడిటోరియంలో నేటి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు నిర్వహించే ఈ పోటీల్లో నందమూరి తారకరామారావు కటౌట్ చూసి చిత్రం వేయాల్సి ఉంటుందన్నారు. పాఠశాలల నుంచి ఎంత మం ది విద్యార్థులైనా పాల్గొనవచ్చని, పోటీకి 5 నిమి షాలు ముందు చిత్రం గీయడాన్ని ప్రారంభించా లన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 మందికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులుంటాయన్నారు. వివరాలకు సెల్ : 9490656660, 9966639299 నంబర్లను సంప్రదించాలన్నారు.

పోలీసులు క్రీడల్లో సత్తాచాటాలి

బొమ్మలసత్రం: శాంతి భద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో కూడా పోలీసులు సత్తాచాటాలని జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్‌రాణా అన్నారు. జిల్లా స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌ను శనివారం స్థానిక నంది బ్యాడ్మింటన్ అకాడమిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈపోటీల్లో ఆఫీసర్స్ టీమ్‌లు 6, పోలీస్ మెన్ టీమ్‌లు 10 పోటీపడుతున్నాయ న్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్ర బాబు, సీఐలు మంజునాథ్, మోహన్‌రెడ్డి, ఇంతి యాజ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



» కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీకి చెందిన 8 ఏళ్ల ఓ బాలుడికి అడిగినవన్నీ తల్లిదండ్రులు కొనిచ్చేవారు. పాఠశాలకు వెళ్లి వస్తూ మార్గమధ్యలో బేకరి వద్ద చిప్స్, కేక్‌లు, బిస్కెట్లు కొని తెచ్చు కునేవారు. దీంతో పాటు కావాల్సినప్పుడల్లా ఆన్‌లైన్‌లో పిజ్జాలు, బర్గర్లు తెప్పించుకుని తినేవాడు. దీంతో స్థూలకాయం పెరిగింది. ఈ కారణంగా మైదానానికి తీసుకెళ్లినా ఎక్కువసేపు ఆడలేని పరిస్థితి. కొద్దిసేపటికే నీరసం వస్తోందని చెప్పేవాడు.

» కర్నూలు నగరం బుధవారపేటకు చెందిన 12 ఏళ్ల ఓ బాలుడికి కొంత కాలం క్రితం ఊబకాయం వచ్చింది. తరచూ కడుపు నొప్పి వస్తుండటంతో వైద్యుల వద్దకు తీసుకెళితే అన్ని రకాల పరీక్షలు చేయించారు. అందులో బాలుడికి ఫ్యాటీ లివర్‌తో పాటు షుగర్ ఉన్నట్లు తేలింది. ఆటలు ఆడకుండా పొద్దస్తమానం వీడియోగేమ్స్ ఆడుకుంటూ ఉండటం వల్ల ఈ సమస్య వచ్చిందని వైద్యులు చెప్పారు.

» నంద్యాల పట్టణానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు బాగా ధనవంతులు. ఆ పాప అడిగినవన్నీ కొనిచ్చేవారు. ఆ బాలిక నిత్యం ఏదో ఒకటి తింటూ ఉండటంతో అధిక బరువు పెరిగింది. చిన్నారికి 10 ఏళ్లు రాకముందే పలు అనారోగ్య సమస్యలు చుట్టు ముట్టాయి. వైద్యుల వద్దకు తీసుకెళ్తే ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడమే కారణమని చెప్పారు.



సండే స్పెషల్

బాల్యానికి ఊబగాయం

పిల్లలు లావైపోతున్నారు!

- బరువు పెరుగుతున్న చిన్నారులు
- పదేళ్ల క్రితం 5 శాతం చిన్నారుల్లో సమస్య
- నేడు 15 శాతానికి పెరిగిన వైనం
- మారిన ఆహారపు అలవాట్లు
- చదువుకే ప్రాధాన్యం.. ఆటపాటలు కరువు
- అప్రమత్తం కావాలంటున్న వైద్యులు

కర్నూలు(హాస్పిటల్): పట్టణాల్లోని పిల్లలకు ఇప్పుడు అధిక బరువు ఒక సమస్యగా మారింది. ఒకప్పటిలా పాఠశాలల్లో ఇప్పుడు ఆటపాటలు లేవు. ఉదయం నుంచి రాత్రి వరకు చదువు పేరుతో ఒకేచోట కూర్చుంటున్నారు. ఇంటికి వచ్చాక భోజనం చేసి.. వీడియోగేమ్స్ ఆడుకుంటూ ఉంటున్నారు. వ్యాయా మం, ఆటలు అనే పదాలు లేకుండా పోయాయి. ఈ కారణంగా చిన్న వయస్సులోనే ఊబకాయులు అవు తున్నారు. ఫలితంగా షుగర్, రక్తపోటు, గుండె జబ్బులు, పీసీఓఎస్ వస్తున్నాయి. ఈ కారణంగా చిన్నతనం నుంచే మందులతో జీవితాన్ని నెట్టుకురా వాల్సిన పరిస్థితి నెలకొంది.

బాధితులు 40వేల మంది చిన్నారులు?

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఐదేళ్లలోపు పిల్లల్లో అధిక బరువు సమస్య 2015–16లో 2.1శాతం ఉండగా 2019లో 3.4 శాతానికి పెరిగింది. దేశంలో 27 మిలియన్ల మంది పిల్లలు.. 2030 నాటికి అధిక బరువుతో ఉండే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ప్రతి ముగ్గు రిలో ఒకరు ఊబకాయంతో బాధపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ రెండు జిల్లాల్లో కలిపి 2015లో 15వేల మంది పిల్లలు ఊబకాయంతో బాధ పడుతుండగా ప్రస్తుతం ఈ సమస్య 40వేల దాకా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఈ సమస్య గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఉంది. పండ్లు, కూరగాయలు, చిరు ధాన్యాలు వాడే సంప్రదాయం నుంచి ఎక్కువ కొవ్వు గల పదార్థాలు, చక్కెర, ఉప్పు అధికంగా ఉండే ఆహా రంవైపు మారడం ప్రధాన కారణం.



పాఠశాలల్లో మైదానాలు కరువు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 30 ఏళ్ల క్రితం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యం ఇచ్చేవారు. ఈ మేరకు అన్ని పాఠశాలల్లో మైదానాలు ఉండేవి. క్రీడల కోసం ప్రత్యేకంగా ఒక పీరియడ్ కూడా ఉండేది. సాయం త్రం వేళల్లో పిల్లలను మైదానంలో ఆడనిచ్చేవారు. సాయంత్రం 5 గంటలకంతా పిల్లలు ఇళ్లకు చేరు కునేవారు. కానీ ఇప్పుడు పరిస్థితిలో గణనీయ మార్పు వచ్చింది. కార్పొరేట్ విద్యాసంస్థల రాకతో విద్య రూపురేఖలు మారిపోయాయి. కేవలం ర్యాం కులపైనే దృష్టి సారిస్తున్నారు. ఈ మేరకు పిల్లలు ఉదయం 8 గంటలకు పాఠశాలకు వెళితే తిరిగి సాయంత్రం 7 గంటలకు ఇంటికి వస్తున్నారు. మధ్యలో ఎలాంటి ఆటలు ఉండటం లేదు. అధిక శాతం ప్రైవేటు పాఠశాలల్లో ప్లేగ్రౌండ్స్ లేకపోవడం గమనార్హం.

దుష్పరిణామాలు ఇవీ..

- కొందరు చిన్నారుల్లో అధిక రక్తపోటు(బీపీ) కనిపి స్తోంది. గుండెజబ్బులు సాధారణమయ్యాయి.
- విటమిన్ల లోపం, డిప్రెషన్ కనిపిస్తోంది.
- పిల్లల రూపురేఖలు మారిపోతున్నాయి. తోటి పిల్లలు హేళన చేయడంతో చదువుతో వెను కబాటు ఉంటోంది.
- కొంత మంది పిల్లలు లావై పాఠశాలకు వెళ్ల డమే మానేస్తున్నారు.
- ఊబకాయంతో క్రీడల్లో చురుగ్గా పాల్గొనలేకపో తున్నారు.

ఇలా చేయాలి



- పిల్లలను ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. పండ్లు, కూరగా యల సలాడ్ అలవాటు చేయాలి.
- పాఠశాలకు వెళ్లేటప్పుడు టిఫిన్ బాక్స్‌లోనూ పండ్ల ముక్కలు తప్పనిసరిగా చేర్చాలి.
- పాత రోజుల్లోని ఇంట్లో వండే సంప్రదాయ పిండి వంటలను ఎక్కువగా తినిపించాలి.
- పిల్లలను ఆటల్లో ప్రోత్స హించాలి. వారంతాల్లో మైదా నాలకు తీసుకెళ్లి ఆడించాలి.
- క్రీడలకు ప్రాధాన్యమిచ్చే పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్చాలి.
- తినేటప్పుడు టీవీ, కంప్యూటర్, మొబైల్ ఫోన్ చూడటం మాన్పించాలి.

జంక్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్‌తో సమస్య

నగరాలు, పట్టణాల్లో ఎక్కడపడితే అక్కడ ఫాస్ట్‌ఫుడ్ లభిస్తోంది. ఇందులో పానీపూరి, కట్‌లెట్, కచోరి వంటి ఆహార పదార్థాలు తినేందుకు పిల్లలు ఆసక్తి చూపిస్తున్నారు. పిల్లల కోరికను కాదనలేక తల్లిదండ్రులు సాయంత్రం వేళల్లో వాటిని తినిపిస్తున్నారు. ప్రధానంగా ఇం దులో నిషేధిత రంగులతో పాటు చైనా సాల్ట్ కలుపుతుండటంతో హార్మోన్ల అసమతుల్యత వస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే రెస్టారెంట్లు, హోటళ్లల్లోని బిర్యా నీలు, గ్రేవీ, ఫ్రై చేసిన ఆహార పదా ర్థాల్లోనూ నిషేధిత రంగులు, చైనా సాల్ట్ విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పాటు ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టగానే గుమ్మం ముందు వాలే జంక్‌ఫుడ్ (పిజ్జాలు, బర్గర్లు)లో అధిక శాతం కొవ్వు ఉంటోంది. దీనిని ఎక్కువ తినడం వల్ల త్వరగా ఊబకాయులు అవుతున్నారు.

వ్యాయామం లేకపోవడంతో సమస్య



మా వద్దకు ప్రతిరోజూ 5 నుంచి 10 మంది పిల్లలు ఊబకాయం సమస్యతో చికిత్సకు వస్తున్నారు. చిన్నతనం నుంచి అధికం గా ఫ్రై ఐటమ్స్, బేకరి, జంక్, ఫాస్ట్‌ఫుడ్ తీసుకోవడం, వ్యాయామం లేక పోవడంతో ఈ సమస్య వస్తోంది. చిన్న పిల్లల లివర్‌లో ఫ్యాట్ చేరుకుంటోంది. ఇది భవిష్య త్‌లో వారికి గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తెచ్చి పెడుతోంది. –డాక్టర్ పి. శ్రీనివాసులు, ఎండోక్రైనాలజీ హెచ్‌వోడీ, జీజీహెచ్, కర్నూలు

ఆటలతో కొవ్వులు కరిగిపోతాయి



పాఠశాలల్లో పిల్లలకు ఆడేందుకు సమయం ఇవ్వాలి. వారిలో నూతన శక్తి వస్తుంది. ఒంట్లో పేరు కుపోయిన అధిక కొవ్వులు కరిగిపోతాయి. హార్మోన్లు ఉత్తేజితమవుతాయి. శారీరకంగా, మానసికంగా వారు దృఢంగా తయారవుతారు. వారు చదువు లోనూ బాగా రాణిస్తారు. రోజూ ఆటలు ఆడటం వల్ల వారిలో వ్యాధినిరోధక శక్తి కూడా పెరుగుతుంది. –డాక్టర్ అమరనాథరెడ్డి, చిన్నపిల్లల వైద్యులు, కర్నూలు

సమతుల ఆహారం అందివ్వాలి



పిల్లలకు సమతుల ఆహా రాన్ని ఇవ్వాలి. పిల్లల శారీరక శ్రమను పెంచే ఆటలు ఆడించాలి. జంక్, ఫాస్ట్‌ఫుడ్, బేకరి ఫుడ్స్ తింటే కలిగే నష్టాలపై ఇంట్లో పెద్దలు, పాఠశాలలో ఉపాధ్యాయులు వివరించాలి. తాజా పండ్లు, నువ్వుల బెల్లంతో చేసిన పదార్థాలు, ఉడికించిన శనగలు, అలసందలు వంటివి రుచికరంగా చేసి వారికి తినిపించాలి. –డాక్టర్ జి. రమాదేవి, పోషకాహార నిపుణులు, కర్నూలు

పండుగలా..



చర్చి ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో హాజరైన క్రైస్తవులు

నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డుకెళ్లే రహదారిలో హోలీక్రాస్ కెథడ్రల్ చర్చి వెనుక భాగం లో నూతనంగా హోలీక్రాస్ సెంటినరీ చర్చిని నిర్మిం చారు. రాయలసీమలోనే అతి పెద్దదైన ఈ ప్రార్థన మందిరాన్ని శనివారం మత గురువులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో పండుగ వాతావ రణం కనిపించింది. – నంద్యాల(న్యూటౌన్)



ఆలయ ప్రదక్షిణ చేస్తున్న గురువులు

లక్కు కిక్కు ఎవరికో!

- ముగిసిన గీత కులాల మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ
- కర్నూలు జిల్లాలో 10 దుకాణాలకు 133
- నంద్యాల జిల్లాలో 11 దుకాణాలకు 99 దరఖాస్తులు
- రేపు లక్కీ డిప్ ద్వారా దుకాణాలు కేటాయింపు



కర్నూలులో దరఖాస్తుదారుల వివరాలు పరిశీలిస్తున్న ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు

కర్నూలు: ప్రభుత్వం గీత కులాలకు ఉమ్మడి జిల్లాలో కేటాయించిన 21 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. గత నెల 28వ తేదీన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై శనివారం సాయంత్రానికి ముగిసింది. కర్నూలు జిల్లాలో 10, నంద్యాల జిల్లాలో 11 దుకాణాలు గీత కులాలకు రిజర్వేషన్ ప్రాతిపదికన 2024–26 సంవత్సరాలకు మద్యం దుకాణాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గెజిట్ విడుదల ప్రకారం ఈనెల 5వ తేదీతో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తి కావాల్సినప్పటికీ ఆశావహుల నుంచి స్పం దన లభించలేదు. ఆదాయమే లక్ష్యంగా ప్రభుత్వం మళ్లీ గడువు పెంచడంతో ఊహించినదానికంటే దరఖాస్తులు అధికంగానే వచ్చాయి. కర్నూలు కార్పొరేషన్, నంద్యాల మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో దరఖాస్తులు దాఖలయ్యాయి.

దరఖాస్తుల రూపంలో రూ.4.64 కోట్ల ఆదాయం...

దరఖాస్తుల రూపంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో రూ.4.64 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం సమ కూరింది. రాయలసీమ జిల్లాల్లో కర్నూలు జిల్లా దరఖాస్తుల దాఖలులో మొదటి స్థానం, అలాగే కర్నూలు కార్పొరేషన్ దుకాణానికి 60 మంది ఆశా వహులు దరఖాస్తు చేసుకోవడంతో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలిచింది.

రేపు లక్కీడిప్ ద్వారా దుకాణాల కేటాయింపు...

గీత కులాలకు రిజర్వేషన్ ప్రాతిపదికన దుకా ణాలు కేటాయించేందుకు ఆశావహుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు ఆది వారం పరిశీలిస్తారు. సోమవారం లాటరీ పద్ధ తుల్లో రిజర్వేషన్ల వారీగా దుకాణాలను కేటా యించనున్నారు. ఇందుకు సంబంధించి కర్నూలులో జిల్లాపరిషత్ సమావేశ భవనం లో, నంద్యాలలో కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో లక్కీ డిప్ నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎక్సైజ్ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల లోపు దరఖాస్తుదా రులు ఎంట్రీ పాస్‌తో పాటు గుర్తింపు కార్డుతో లక్కీడిప్ నిర్వహణ ప్రాంతానికి చేరుకోవాల్సి ఉంటుంది. గత ఏడాది అక్టోబర్‌లో ఓపెన్ కేట గిరీ కింద ఉమ్మడి కర్నూలు జిల్లాలో 204 దుకా ణాలు కేటాయించారు. అందులో కర్నూలు జిల్లాలో 99, నంద్యాల జిల్లాలో 105 లాటరీ పద్ధతిలో జన రల్ కేటగిరీ కింద దుకాణాలను కేటాయించారు. ఆ మొత్తం వాటిలో 10 శాతం దుకాణాలను గీత కులా లకు వారి జనాభా, షాపుల నిష్పత్తి ప్రకారం ఉమ్మడి జిల్లాలో మరో 21 దుకాణాలు ఏర్పాటు కానున్నాయి.

నంద్యాల జిల్లాలో మద్యం దుకాణాల రిజర్వేషన్ల వివరాలు....

మద్యం దుకాణం ప్రతిపాదించిన ప్రాంతం	సామాజిక వర్గం	వచ్చిన దరఖాస్తులు
నంద్యాల మున్సిపాలిటీ	ఈడిగ	31
నందికొట్కూరు మున్సిపాలిటీ	ఈడిగ	9
జూపాడుబంగ్లా	ఈడిగ	10
డోన్ మున్సిపాలిటీ	ఈడిగ	10
డోన్ రూరల్	ఈడిగ	3
ఉయ్యాలవాడ	ఈడిగ	2
పాములపాడు	ఈడిగ	20
పగిడ్యాల	గౌడ	1
ఆళ్లగడ్డ	గౌడ్	2
ఆత్మకూరు	గౌడ్	6
కొత్తపల్లె	గౌడ్	5

ఒక్క మాత్రతో ‘నులి’మేద్దాం!

- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నులిపురుగులు
- రేపు జాతీయ నులిపురుగుల దినోత్సవం
- జిల్లాలో 2 నుంచి 19 ఏళ్లలోపు వారు 4,29,268 మంది
- వారందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి రంగం సిద్ధం



నంద్యాల శ్రీనివాసనగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

గోస్పాడు: చిన్నారులను పీడించే అనారోగ్య సమస్యల్లో నులిపురుగులు ప్రధానమైనవి. ఈ పురుగులు కడుపులో చేరి మెలిపెట్టడం వల్ల పిల్లలో పేలతనం, నీరసం, ఆహారం సరిగా తీసుకోకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. క్రమంగా రక్తహీన తకు దారితీస్తాయి. మానసిక ఎదుగుదలకు ఆటంకం గా మారుతాయి. చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఈ నులిపురుగులను ఒకే ఒక మాత్ర ఆల్బెండజోల్‌తో నివారించవచ్చు. ఈ నేపథ్యంలోనే వైద్యశాఖ ఏడాదికి రెండు సార్లు జాతీయ నులి పురు గుల నివారణ కార్యక్రమాలు నిర్వహించి ఆల్బెండ జోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఈనెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న 2 నుంచి 19 ఏళ్ల పిల్ల లకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఏడాది నుంచి రెండేళ్ల లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర (200 ఎంజీ) నీటిలో కలిపి తాపాలి. 2 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు 400 ఎంజీ మాత్రను మధ్యాహ్నం భోజనం తరువాత చప్పరింపజేయాలి.


వ్యక్తిగత శుభ్రత ప్రధానం

పిల్లల్లో నులిపురుగులు సంక్రమించడానికి ప్రధాన కారణం అపరిశుభ్రత. మట్టిలో ఆడుకోవడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం ద్వారా నులి పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. పిల్లల చేతిగోర్లను శుభ్రంగా ఉంచేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. భోజనం చేసేటప్పుడు, మూత్ర, మల విసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకో వడం పిల్లలకు నేర్పించాలి. పండ్లను నీటితో శుభ్రం గా కడిగి తినాలి. ఆహార పదార్థాలపై ఎప్పుడూ మూతలు మూసి ఉంచాలి.

జిల్లాలో 4,29,268 మందికి మాత్రలు

జిల్లాలో 211 కళాశాలలు, 1663 అంగన్వాడీ కేం ద్రాలు, 1597 పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అధికారులు గుర్తించారు. వీటి పరిధిలో 5,638 మంది ఒక సంవత్సరం నుంచి రెండు సంవ త్సరాల లోపు పిల్లలు, 4,,29,268 మంది 2 నుం చి19 ఏళ్లలోపు పిల్లలు ఉన్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారులు గుర్తించారు. వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఇం దుకోసం అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నారు. ఏదైనా పరిస్థితుల దృష్ట్యా 10వ తేదీన మాత్రలు తీసుకొని వారు ఉంటే ఈనెల 17వ తేదీ మరో మారు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రలు అంద జేయనున్నారు.

ప్రతి పిల్లవాడు వేసుకునేలా చూడాలి



ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం చేసిన తరు వాత మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలి. మాత్రలు తీసుకున్న తర్వాత ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా వెంటనే దగ్గరలోని వైద్య సిబ్బందిని సం ప్రదించాలి. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లోని అంగ న్వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలంద రికీ ఆల్బెండజోల్ మాత్రలను అందించనున్నాం. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలు తప్పకుండా వాటిని వేసుకునేలా చూడాలి. లేదంటే ఆరోగ్య సమస్యలు తలెత్తి పిల్లలు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

– కాంతారావునాయక్, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం, జిల్లా అధికారి.

సర్వాయిపల్లెకు చేరుకున్న అహోబిలేశుడు

ఉయ్యాలవాడ: అహోబిలేశుడి పార్వేట ఉత్సవాలు పం డుగలా సాగుతున్నాయి. తన వివాహానికి రావాలని భక్తులను పిలిచేందుకు బయలుదేరిన స్వామి శని వారం ఆళ్లగడ్డ మండలం ఎస్.లింగందిన్నె గ్రామం నుంచి ఉయాల్యవాడ మండలంలోని సర్వాయిపల్లె గ్రామానికి చేరుకున్నారు. పూర్వాచారం ప్రకారం గ్రామానికి చెందిన సన్నిధి సుబ్రమణ్య స్వామి శ్రేష్టి స్వ గృహం నుంచి నూతన వస్త్రాలు, తాంబూలాలు మేళ తాళాలతో తెలుపు వద్దకు తరలివచ్చి మొదటి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమాదేవి, మాజీ ఉప సర్పంచ్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఆవుల రాఘ వేంద్రారెడ్డి, రెవెన్యూ అధికారులు దర్శించుకున్నారు.

నేడు గ్రామోత్సవం

పార్వేట ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి స్వామి వార్లకు ఏ గ్రామంలో కూడా తిరుమంజనం నిర్వహించరు. కేవలం సర్వాయిపల్లెలోనే పూర్వా చారం ప్రకారం గ్రామ సమీపంలోని కోనేటి నీటితో ఉత్సవ మూర్తులైన జ్వాలా నరసింహ స్వామి, ప్రహ్లాద వరదస్వాములకు పాలు, తేనే, గంధం, నెయ్యి, పెరుగు, పండ్లతో తిరుమంజనం చేస్తారు. నూతన వ స్త్రాలతో ముస్తాబు చేసి ఏకాంత అభిషేకాలు చేస్తారు. తర్వాత గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఇవన్నీ నేడు జరుగనుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



సర్వాయిపల్లెలో ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

ఇళ్ల మధ్య కుంగిన భూమి

● పది అడుగుల లోతు మేర గొయ్యి ఏర్పాటు

కోడుమూరు రూరల్ : ఇళ్ల మధ్య స్వల్ప స్థాయిలో భూమి కుంగిపోయింది. దీంతో పది అడుగుల లోతు మేర గొయ్యి ఏర్పడింది. ఈ ఘటన వెంకటగిరి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామంలో సుందరయ్య, అయ్యన్న ఇళ్ల మధ్య ఉన్న భూమి శనివారం ఉదయం ఒక్కసారిగా పెద్దశబ్దం చేస్తూ కుంగిపోయింది. దీంతో భయాందోళనలకు లోనైన గ్రామస్తులు కుంగిపోయిన చోట చూడగా సుమారు 10 అడుగుల మేర లోతు గొయ్యి కనిపించింది. గొయ్యి ఏర్పడిన ప్రాంతంలో ఇళ్లతోపాటు చిన్నపాటి రోడ్డు సైతం ఉంది. పూర్వకాలంలో ఇంటి పరిసరాల్లో ధాన్యం నిలువచేసే పాత్రలుండేవని, ఇది కూడా అలాంటిదే అయి ఉంటుందని గ్రామస్తులు కొందరు చెప్పారు.

17 మంది ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు

ఉయ్యాలవాడ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న 17 మందిని తొలగించారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా ఆర్.పాంపల్లె, మాయలూరు, కొండుపల్లె మినహా మిగతా అన్ని గ్రామ పంచాయతీల ఎఫ్ఏలపై వేటు వేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో కొంత మందికి మాత్రమే పనులు కలిప్తున్నారని తెలుగుదేశం నాయకులు వారి అనుచరుల ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్లపై అధికారులకు ఫిర్యాదులు చేయించారు. వారి స్థానంలో తెలుగుదేశం పార్టీకి అనుకూలమైన వారిని నియమించుకోవడం కోసం ఇలా చేశారు. అయితే, అధికారులు వాస్తవాలు తెలుసుకోకుండా అధికార పార్టీ నాయకులు చెప్పిందే తడవుగా ఫీల్డ్‌అసిస్టెంట్లపై చర్యలు తీసుకున్నారు. దీనిపై ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు వివరణ కోరగా 17 గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నట్లు రాత పూర్వకంగా అందజేశారని వెల్లడించడం గమనార్హం.

కేసీ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం



కేసీ కెనాల్‌లో వెలికితీసిన గుర్తు తెలియని మృతదేహం

కర్నూలు : కేసీ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహాన్ని వెలికితీసి స్థానికులు ఒకటో పట్టణ పోలీసులకు అప్పగించారు. జొహరాపురం వైపు కేసీ కెనాల్ నీటిలో కొట్టుకుపోతుండగా జొహరాపురం వాసులు గుర్తించి శనివారం మధ్యాహ్నం నీటిలో నుంచి వెలికితీసి గట్టుపైకి చేర్చారు. సుమారు 45 సంవత్సరాల వయస్సు ఉంటుంది. గీతల షర్టు, నశం కలర్ ప్యాంటు ధరించాడు. ఆచూకీ తెలిసినవారు 9121101059కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని ఒకటో పట్టణ సీఐ రామయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నించే గళాలను నిర్బంధించడం దారుణం

● విరసం సాహిత్య పాఠశాలలో విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ





మాట్లాడుతున్న విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ , పాల్గొన్న కవులు, రచయితలు తదితరులు

కర్నూలు కల్చరల్: ప్రజా సమస్యలపై ప్రశ్నించే గళాలను నిర్బంధించడం దారుణమని విప్లవ రచయితల సంఘం (విరసం) రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ అన్నారు. కర్నూలు నగరంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో రెండు రోజుల పాటు నిర్వహించే విరసం సాహిత్య పాఠశాల శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రగతిశీల ఉద్యమ కార్యకర్తలు, కవులు, ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండపై మాట్లాడాలన్నారు. ప్రజా పోరాటాలు తీవ్ర స్థాయిలో చేయడం లేదన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా సహచరి వసంతకుమారి మాట్లాడుతూ.. ఉద్యమ జీవితంలో రాజకీయాలు, సాహిత్యం వేర్వేరు కాదన్నారు. సాయిబాబా గొప్ప కవిత్వం రాశారని తెలిపారు. మేధో సృజన రంగాలపై ఫాసిస్టుల దాడి- కార్పొరేట్ ప్రయోజనాలు అన్న అంశంపై ప్రముఖ కవి అల్లం రాజయ్య మాట్లాడారు. ఫాసిస్ట్ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రచయితల దృక్పథాలపై ఉజ్వల్, సీఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్ మాట్లాడుతూ.. సంఘ్ పరివార్ ఏడు రకాల ఎత్తుగడల్ని అవలంబిస్తోందన్నారు. స్కైబాబా, వీక్షణం సంపాదకులు వేణుగోపాల్, విరసం కార్యదర్శి రివేరా, నాయకులు పాణి, అరుణ్, వరలక్ష్మి, శశికళ, నాగేశ్వరాచారి మాట్లాడారు. అంతకు ముందు అమర వీరుల స్థూపం వద్ద విరసం కార్యకర్తలు జోహార్లు అర్పించారు. కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ జిల్లాల విరసం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కవులు, రచయితలు ఎస్‌డీవీ అజీజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న ప్రసాద్ (ఫైల్)

పాములపాడు: అప్పుల బాధ తాళలేక పాములపాడులో ఓ కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. పాములపాడుకు చెందిన ప్రసాద్ (40) మూడేళ్లుగా మండలంలోని జూటూరు గ్రామంలో 12 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని మొక్కజొన్న, మిరప, కంది పైర్లు సాగు చేస్తున్నాడు. ఇందు కోసం సుమారు రూ.26 లక్షలు అప్పులు చేశాడు. వ్యవసాయంలో పూర్తిగా నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. దీంతో గత నెల 9వ తేదీన ఇంట్లో పురుగు మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు నిర్వహించారు. కోలుకోలేక శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్యరామలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలి

● ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి

కర్నూలు సిటీ: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.గోకారి, టి.కె జనార్దన్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వెంకటేశ్వర్లు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలన్నారు. కర్నూలులోని సలాంఖాన్ భవనంలో శనివారం ఆ సంఘం ఉద్యమ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైందన్నారు. ప్రాథమికోన్నత విద్యను అన్ని స్కూళ్లలో కొనసాగించాలన్నారు. సీపీఎస్/జీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కేజీబీవీ టీచర్లకు కనీస వేతనాన్ని అమలు చేసి, 98, 2008 డీఎస్సీ అభ్యర్థుల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలన్నారు. ఎంఈఓ-1, ఎంఈఓ-2 లకు సమాన అధికారాలు ఇవ్వాలన్నారు. ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలకు మంజూరు అయిన 660 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఎస్‌జీటీ టీచర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలన్నారు. ఆ సంఘం నాయకులు బి.నాగరాజు, బి.సుంకన్న, సి.నాగరాజు, రామ్మోహన్ రెడ్డి, వీర చంద్ర యాదవ్, గోవింద్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా .. మహిళ మృతి



మృతురాలు మహేశ్వరి (ఫైల్)

వెల్దుర్తి: కారు అదుపుతప్పి బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న విమహేశ్వరి (32) అనే మహిళ మృతి చెందారు. ఈ దుర్ఘటన సూదేపల్లె , మంగంపల్లె మధ్య జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు... సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం గుమ్మల కుంటకు చెందిన పవన్‌కుమార్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. భార్య మహేశ్వరి, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. బంధువుల ఇంట్లో పెళ్లి ఉండడంతో సొంత జిల్లాలో చీరలు కొనేందుకు మహేశ్వరి తన మరిది, మరో బంధువు అక్షయ్‌తో కలిసి కారులో హైదరాబాద్ నుంచి బయలుదేరారు. వెల్దుర్తి మండలంలోని సూదేపల్లె, మంగంపల్లె మధ్య జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. దీంతో కారులో ఉన్న మహేశ్వరి డివైడర్ మధ్యలో పడిపోయి.. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. కారులోని అమర్‌నాథ్ రెడ్డి, అక్షయ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. హైవే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని, క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త పవన్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

WANTED
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో
సేల్స్ మేనేజర్ కావలయును.
➽ 3 సం॥ నుంచి 5 సం॥ వరకు అనుభవం గల వారు కావలయును.
➽ తగినంత వేతనం మరియు Incentive's ఇవ్వబడును.
➽ వయస్సు 35 సం॥ నుంచి 45 సం॥రాలు వుండవలయును.
Cell: 80743 99570

గిరక బండి పోటీల్లో అపశ్రుతి

● పోటీల్లో పాల్గొన్న ఎద్దు మృతి



చనిపోయిన ఎద్దు

కృష్ణగిరి: ఆలంకొండ గ్రామంలో దస్తగిరయ్య స్వామి ఉరుసు సందర్భంగా శనివారం నిర్వహించిన అంతర్ రాష్ట్ర గిరక బండి పోటీల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. ఈ పోటీల్లో పాల్గొన్న దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన రైతు డ్యానియేల్ ఎద్దులు గిరక బండి లాగుతుండగా ఒక ఎద్దు కుప్పకూలి కొద్దిసేపటికి ప్రాణాలు వదిలింది. ఎద్దు మృతిని తట్టుకోలేక దాని రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. గ్రామస్తులు పోటీలను నిలిపివేసి, ఎద్దు యజమానికి ధైర్యం చెప్పారు. అప్పటికప్పుడు విరాళాలు సేకరించి రైతుకు రూ. 1,68,000 అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

కంచుపాడు వృషభాల జయకేతనం

మిడుతూరు: మండలంలోని రోళ్లపాడు అభయారణ్యంలో బరకసంజీవరాయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలు హోరా హోరీగా సాగాయి. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా కంచుపాడు గ్రామానికి చెందిన అంజిరెడ్డి ఎద్దు 4,500 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలిచి రూ.40,000 కైవసం చేసుకున్నాయి. కడప జిల్లా దాసరపల్లె గ్రామానికి చెందిన ప్రతాప్, కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ కంబైన్డ్ జత 3,924 అడుగులు లాగి రెండో స్థానంలో నిలిచి రూ.30,000, నంద్యాల జిల్లా అసర్‌పల్లె గురుచరణ్ వృషభాలు 3900 అడుగులు లాగి మూడవ స్థానంలో నిలిచి రూ.20,000, బేతంచెర్లకు చెందిన బానుజ వృషభాలు, కడప జిల్లా దాసరపల్లెకు చెందిన దేవరాజు నాయుడు వృషభాలు కంబైన్డ్ జత 3,755 అడుగులు లాగి నాలుగో స్థానం రూ.10,000, దొర్నిపాడుకు చెందిన మనోహర్‌యాదవ్ ఐదవ స్థానంలో నిలిచి రూ.6,000, బ్రాహ్మణ పల్లెకు చెందిన జయమ్మ ఎద్దు ఆరవ స్థానంలో నిలిచి రూ.5000 దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచు వెంకట్రామిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మురళీ మోహన్‌రెడ్డి, కార్యదర్శి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



మృతి చెందిన ఖాజా

డోన్ టౌన్: విద్యుదాఘాతంతో షేక్ ఖాజా (29)అనే వ్యక్తి శనివారం మృతి చెందాడు. డోన్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని యు.కొత్తపల్లె గ్రామం నుంచి సీసంగుంతల గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న క్వార్ట్జ్‌ని వేరొకరికి సబ్ లీజు ఇచ్చారు. ఫ్యాక్టరీలో షెడ్ ఏర్పాటు చేసేందుకు డోన్ పట్టణం సుందర్ సింగ్ కాలనీకి చెందిన షేక్ ఖాజా వెళ్లాడు. విద్యుదాఘాతంతో గురైన కింద పడి అపస్మారక స్థితిలోకి వెళ్లగా తోటి వ్యక్తులు గమనించి ప్రథమ చికిత్సలు చేసినా ఫలితం లేకపోయింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న గాలింపు

పాణ్యం: పాణ్యం ఎస్సార్బీసీ ప్రధాన కాల్వలో గల్లంతైన తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్ ఆరుమురుగన్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. గజ ఈతగాళ్లు, తాళ్లు, వలల సహాయంతో కాల్వ వెంబడి వెతికారు. ఆచూకీ తెలిపిన వారు తమకు సమాచారం అందించాలని పాణ్యం పోలీసులు కోరారు.



ఎర్ర బంగారం .. ధర పతనం

● పడిపోతున్న ధరలతో రైతుల ఆందోళన
● క్వింటాకు సగటున రూ.10 వేలు లభించని వైనం

కర్నూలు(అగ్రికల్చర్): ధరలు లేక మిర్చి రైతులు నష్టాలు మూట కట్టుకుంటున్నారు. కనీసం క్వింటాకు రూ.20 వేలు ధర లభిస్తేనే రైతులకు గిట్టుబాటు కాని పరిస్థితి. ఈ క్రమంలో ప్రస్తుతం రూ.10 వేలు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది జిల్లాలో 95,477 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఈ పంటను ప్రధానంగా నీటి వసతి కింద సాగు చేస్తారు. ఆదోని, కౌతాళం, హొళగుంద, పెద్ద కడుబూరు, హాలహర్వి, ఎమ్మిగనూరు, నందవరం , మంత్రాలయం, చిప్పగిరి, ఆలూరు, సి.బెళగల్ మండలాల్లో అధిక విస్తీర్ణంలో పంట సాగు చేశారు. అయితే పంట చేతికొచ్చిన సమయంలో కర్నూలు, నంద్యాల, ఆదోని మార్కెట్‌ల్లో మిర్చి ధరలు నిరాశజకంగా ఉన్నాయి. మిర్చి ధరలు పడిపోయి రైతులు అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డుకు కొద్ది రోజులుగా మిర్చి వెల్లువెత్తుతోంది. కర్నూలు మార్కెట్‌కు ప్రధానంగా తెలంగాణ నుంచి ఎక్కువగా వస్తోంది. శనివారం మార్కెట్‌కు 715 క్వింటాళ్ల మిర్చి వచ్చింది. కనిష్ట ధర రూ.3,213, గరిష్ట ధర రూ.13,380 లభించగా... సగటు ధర కేవలం రూ.8,899 మాత్రమే నమోదు అయింది. 2023-24 సంవత్సరం వరకు పండిన మిర్చి నిల్వలు ఏసీ గోదాముల్లో పేరుకుపోయాయి. 2024-25 పంట కూడా మార్కెట్‌ను ముంచెత్తుతుండటంతో డిమాండ్ పడిపోయి ధరలు పతనం అవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

బెదిరింపుల కేసులో చెన్నప్ప అరెస్ట్





చెన్నప్ప అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న సీఐ రమేష్‌బాబు, రోడ్డు పక్కకు దూసుకెళ్లిన పోలీస్ జీపు

కొలిమిగుండ్ల: ప్రభుత్వ అధికారులు, ప్రజలపై తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్న కొలిమిగుండ్లకు చెందిన వంకదారి చిన్న చెన్నప్ప ఆగడాలకు ఎట్టకేలకు పోలీసులు అడ్డుకట్టవేశారు. స్థలం విషయంలో ఓ వ్యక్తిని బెదిరింపులకు పాల్పడటంతో శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో చెన్నప్ప అరెస్ట్ వివరాలను సీఐ రమేష్‌బాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు...కొలిమిగుండ్లకు చెందిన షేక్ అన్సర్ బాషాకు స్థలం సమస్య ఉండటంతో తాను పరిష్కరిస్తానని మాయ మాటలు చెప్పి బాధితుడి నుంచి విడతల వారీగా రూ.2.05 లక్షలు ఇప్పించుకున్నాడు. తర్వాత సమస్య పరిష్కరించకపోగా రూ.5 లక్షలు అదనంగా డబ్బులు ఇవ్వాలని లేదంటే ఎస్సీ, ఎస్టీ కేసు పెడతానని..చంపుతానని చెన్నప్ప బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ విషయంపై బాధితుడు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు. చెన్నప్ప వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుండేవాడన్నారు. ఇతనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు, కడప వన్‌టౌన్‌లో ఒక కేసు ఉందన్నారు. ఇప్పటి వరకు 20 ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టగా ఇందులో 18 తప్పుడు కేసులు నిర్ధారణ అయిందన్నారు. ఇంకా ఇతని బాధితులు ఉన్నారని ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని సీఐ చెప్పారు.

పోలీసులను పరుగులు పెట్టించిన నిందితుడు

కేసు విషయంలో అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన పోలీసులు సినిమా స్టంట్ తరహాలో చెన్నప్ప కోసం చేజింగ్ చేయాల్సి వచ్చింది. స్థానిక కస్తూరిబా పాఠశాల సమీపంలో భవన నిర్మాణ పనులు చేస్తున్న చోట ఉండటంతో సీఐతో పాటు సిబ్బంది వెళ్లారు. పది నిమిషాల పాటు బాగా మాట్లాడాక అక్కడి నుంచి తప్పించుకొని పరుగెత్తడంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. తర్వాత పోలీస్ జీపులో ఎక్కించుకొని విచారణ కోసం బెలుం గుహల వద్దకు తీసుకెళుతుండగా మధ్యలో జీపు స్టీరింగ్‌ను చెన్నప్ప గట్టిగా పట్టుకోవడంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈప్రమాదంలో నలుగురు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. జీపు ముందు భాగం పూర్తిగా దెబ్బతినింది. ఈ ఘటనకు సంబంధించి కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు చెన్నప్పపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

ప్రాణం తీసిన నీటి గుంత



మధులక్ష్మి (ఫైల్)

తుగ్గలి: నీటి గుంతలో పడి ఓ మహిళా కూలీ మృతి చెందారు. ఈ ఘటన తుగ్గలి మండలం రాంపల్లిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చాకలి మధులక్ష్మి (42) అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు కూలీలతో కలిసి ఓ రైతు పొలంలో రాళ్లు ఏరేసేందుకు వెళ్లారు. భోజన సమయంలో సమీపంలో ఉన్న నీటి గుంతలో నీళ్లు తెచ్చేందుకు అనుమక్కతో కలిసి మధులక్ష్మి వెళ్లారు. నీటి గుంతలో దిగి నీళ్లు తెచ్చే క్రమంలో కాలుజారి ప్రమాదశాత్తు మధులక్ష్మి జారి పడింది. నీటిలో కొట్టుమిట్టాడుతున్న వదినను కాపాడేందుకు అనుమక్క తన చీరతో కాపాడే ప్రయత్నం చేశారు. అయితే అది విఫలం కావడంతో మధులక్ష్మి మృతి చెందారు. మధులక్ష్మి భర్త రంగన్న హైదరాబాద్‌లో హోంగార్డుగా పని చేస్తున్నారు. ఆమెకు కూతురు, కుమారుడు ఉన్నారు.

నేడు అష్టావధాన సభ

కర్నూలు కల్చరల్: గోదా గోకులం, తోపుదుర్తి వేంకట్రామ్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం3 గంటలకు నగర శివారులోని గోదాగోకులంలో అష్టావధాన సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవధాని బులుసు అపర్ణ అష్టావధానం నిర్వహిస్తారన్నారు. ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డీవీఆర్ సాయిగోపాల్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.విద్వాన్ మారేడు రాముడు, డాక్టర్ తొగట సురేష్‌బాబు, డాక్టర్ వీపూరి వెంకటేశ్వర్లు, డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, గొరెడ్డి హరిశ్చంద్రారెడ్డి మాదినేని మధుసూదన్, విద్వాన్ మునీశ్వరరావు, తోపుదుర్తి వేంకట్రామ్ పృచ్ఛకులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ పొలాలు, ప్లాట్లు అమ్ముటకు, కొనుటకు సంప్రదించండి: సెల్: 96184 45969 పెద్ద బోధనం, నందికొట్కూరు, హెచ్.కైరవాడి, ఉలిందకొండ దగ్గర పొలాలు ఉన్నాయి. [L-794730]

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో ప్లాట్లు, భూములు, ఇండ్లు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించండి: జె.వై.శాస్త్రి, సెల్: 96762 11033. [L-794751]

PLOT FOR SALE

■ కర్నూలు పుల్లారెడ్డి కాలేజీ దగ్గర పసుపల రోడ్డులోని తిరుమల గిరి టౌన్ షిప్‌లో ప్లాటు నెం: 52, 53, 54 ఉత్తరం ఫేస్ ప్లాట్లు అమ్మబడును. (విస్తీర్ణం: 12.5 సెంట్లు). ✆ 8374207619. [L-794777]

■ బేతంచెర్ల పట్టణంలోని ఎన్.జి.ఒ కాలనీలో గల ఉత్తరం ప్లాటు 4.1/2 సెంట్లు. నంద్యాలలోని క్రాంతి నగరంలో గల 20x60 సైజు ఉత్తరం ప్లాటు అమ్మబడును. ✆ 79819 41520. [L-794736]

■ కోడుమూరు రోడ్, తాజ్ ఫంక్షన్ హాలు వెనుక గీతాంజలి నగర్‌లో 2.1/4 సెంట్ల బిట్టు 15 లక్షలకే అమ్మకమునకి కలదు. రేడియో స్టేషన్‌కి, బళ్లారిxరోడ్డుకి దగ్గర. సంప్ర: 9866746111. [L-794735]

■ కర్నూలు బళ్లారి రోడ్డు, ఓల్డ్ రిలియన్స్ మార్ట్ వెనుక రిచ్‌మన్స్ విల్లాస్, ఫేస్-2లో 53x60 ఫీట్, వెస్ట్ (2ప్లాట్లు) 88 & 89 ప్లాట్లు అమ్మబడును. కొనుగోలుదారులు మాత్రమే. సంప్ర:9885937269 [L-794769]

■ ప్లాట్స్ అమ్మకానికి కలదు. కర్నూల్ ఆలంపూర్ చెక్‌పోస్ట్ దగ్గర శ్రీ సాయి నివాస్ స్కాందచి వెంచర్‌లో ప్లాట్ నెం. 141 & కొలిమి గుండ్ల లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ ప్రాంగణంలో ప్లాట్ నెం. 21, 33. Ph:8978907070 [SCA25001601]

HOUSE FOR SALE

■ FARM HOUSE FOR SALE @shamshabad airport, hyderabad, Cost: 19lakhs only, Spot Registration with Clubhouse, Banglore Highway facing, city limits call: 9122999499. [L-794739]

■ తూర్పు-ఉత్తరం కార్నర్, నూతనంగా నిర్మించిన Duplex House (G+2) Fullly furnished (3000 sft) నంద్యాల చెక్‌పోస్ట్ దగ్గర, వినాయక గుడి వెనుక భాగములో అమ్మకమునకు కలదు. Bedrooms: 5 No.s, Halls: 3No.s, Corridors: 3No.s, Car Parking, Bore కలవు. సంప్రదించండి: 9440282771, 9703741054. [L-794721]

FLAT FOR SALE

■ FLATS FOR SALE: Venkatadri ARCHADE, 3BHK LUXURY FLATS, VenkataRamana Colony, Kurnool. Sri balaji Builders. 9032236086, 9440220855. [L-794778]

■ కర్నూలు నందికొట్కూరు రోడ్డు ఒమేగా హాస్పిటల్ పక్కన కొత్తగా నిర్మించబడిన అపార్టుమెంట్‌లో 2BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర: 9160063530, 9963140128. [SCA25001610]

■ Fully Furnished Brand New 3BHK Flat Sale 1546 Sft 8th Floor in Skandhanshi Cloud-9 at Venkataramana Colony with Car Parking. Ph: 92463 66944 [HA-15136]

LAND FOR SALE

■ నందికొట్కూరు నుండి 6 కి.మీ 3.1/2 ఎ.జామ, 3.1/2 ఎ॥ చీని. చుట్టూ ఫెన్సింగ్-2 బోర్లు, డ్రిప్, 2 రూములు, సీసీ కెమెరాలు, చుట్టు కొబ్బరి చెట్లు గల తోట అమ్మబడును. సంప్ర: 99590 31304. [L-794738]

TO - LET

■ SBI మెయిన్ బ్రాంచి ప్రక్కన, లక్ష్మీ జిరాక్స్ దగ్గర దేవి ఎన్ క్లేవ్, ఫ్లాట్ నెం: 508, అన్ని ఆధునిక వసతులు గల 3BHK కొత్త ఫ్లాటు అద్దెకు కలదు. సెల్: 93938 71552. [L-794780]

■ GODOWN 1500 SA.FT BESIDE ANAND THEATRE BANGAR PETA, KURNOOL. Ph: 9885232086, 9885232860. [L-1238318]

SERVICES

FOR SALE

■ నంద్యాల పట్టణం, సంజీవ నగర్ గేట్ దగ్గర అన్ని వసతులతో కూడినటువంటి A/c లేడిస్ హాస్టల్ అమ్మకానికి కలదు. వివరాలకు సంప్ర: 9160343569. [L-783239]

HEALTH CARE

ORTHOPEDIC SURGEON

■ డా॥యస్.రవితేజ రెడ్డి, M.S., (ORTHO) (KMC మణిపాల్) ఎముకలు, నరములు, వెన్నెముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు. శిరీష పాలీ క్లినిక్, అపోలో హాస్పిటల్ ప్రక్కన, 3వ లైన్, N.R.పేట, కర్నూలు. 08518 - 228666, 83412 98666. [L-794772]

PHYSICIAN

■ డా॥కె.చంద్రమౌళి రెడ్డి, Gen. MED, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, అడ్రస్: శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. సెల్: 88970 87874. [L-794752]

GYNECOLOGY

■ డా॥ కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM To 5PM & 5 PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు.✆ 88970 87874 [L-794753]

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిగ్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179 [DA-6200]

WANTED

■ ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో జిల్లాల వారీగా త్వరలో ప్రారంభం కానున్న SPICES EXPORT బిజినెస్‌కు వ్యాపార భాగస్వాములు కావలెను. ఎక్కువ లాభం ఇవ్వబడును. ✆ 8309023036 [L-794776]

■ SELF EMPLOYMENT PART TIME నెలకు శాలరీ: 5,000/- to 20,000/- లేదా కమీషన్ ఇన్సెంటివ్స్, రాయల్టీ. సంప్ర: 8074642121. [L-794779]

■ Airtel కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన, జీతం: 15వేల నుండి 20 వేలకు పైన. సంప్ర: 91335 55004. [L-794737]

■ Wisdom అకాడమి నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం+ఇన్సెంటివ్స్. సంప్ర: మెడికల్ కాలేజీ ఎదురుగా, కర్నూలు. ✆ 9177177289, 8919300841. [L-794734]

■ Wanted CA (Auditor) Sr. Accountant or MBA Finance in Dr. Kailash's Clear Skin, Vidyanagar, Kurnool. Contact: 86888 75435, 93938 27032 [L-SCA25001183]

■ SOUTH CENTER: Wedding Shopping Mall. Saree Experience Sales man, Saree Experience Sales women, Wanted Sales Man & Women. Helpers. Contact: Abdullah Khan Estate, Kurnool. ✆ 89853 59900. [L-794733]

■ Wanted we have an Immediate Requirement for the position of Admission counsellors (F), Front Office Executive(F), BDEs (M&F) at International Delhi Public School, Kurnool. Qly: Any Degree with a professional attitude and good verbal communications. Walk-In: 10.02.25 (Monday) & 11.02.25 (Tuesday) from 10AMto1PM. Venue: International Delhi Public School, KJR City, NH-44, Chinnatekur, Kurnool. Cell: 9154770701, 9154770702. [L-794775]

■ URGENTLY REQUIRED. Designation: Marketing Executive 1 Post, HQ : Kurnool, Company: Celera Neuro and Psychiatric Division Below 30 Years and 6 Months Experience, ✆ 99858 81028. [T-2487]

■ Wanted any Degree holder to work in Field Investigation (FI) across AP & TS in a reputed audit firm. Interested persons (male only) send bio data mail kowthahr@gmail.com ✆ 70323 71423 / 99639 75952 [B-489]

■ SR గ్రూప్స్ నందు పనిచేయుటకు 10TH, ఇంటర్, డిప్లమా (P/F) 25 సం॥లోపు యువతీ, యువకులు కావలెను. సంపాదన నెలకు 12000/- TO 25000/- + రూం ఫ్రీ.No Fees, No Experience. Cell : 7989389001 [C-1266146]

■ కస్తూర్బిస్తీకాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP& డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40 వేలు,ఫ్రీరూం+భోజనం.HYD.Ph:8317512135 [HA-99751]

■ అనంతపురము మరియు కర్నూలులో Wind & Solar Power Projects కొరకు Licenced Surveyor's మరియు Document Collectors కావలెను. Cell: 9550579985. [A-3791]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పార్ట్ టైం పని చేస్తూ లక్షలు సంపాదించే అవకాశం. సంప్రదించండి : 7702805174 [SCA25001614]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K. Ph: 9160900024, 9640400073 [HA-1400]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ Hyd & Vja బ్రాంచీలకు 10th ఆపై చదివిన20-50 సం॥ స్త్రీ/పు టెలికాలర్స్, సూ॥వైజర్లు, అడ్మిన్లు, అకౌంటెంట్లు,కా॥.బో+వ+జీ20-30వేలు . ఫోన్: 9491651122, 9491821122 [SCA25001389]

■ ఆదోని, చందన జ్యూయలరీ & షాపింగ్ మాల్‌లో పని చేసేందుకు స్టాఫ్ కావలెను. సేల్స్‌మెన్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, క్యాషియర్స్, బిల్ టెల్లర్స్, రిసీవింగ్ స్టాఫ్, IT ఎగ్జిక్యూటివ్, HR ఎగ్జిక్యూటివ్, డ్రైవర్స్, టైలర్, సెక్యూరిటీగార్డ్స్, హౌస్ కీపింగ్‌కు యువతీ, యువకులు కావలెను. జీతం+ PF+ ESI+ ఇన్సెంటివ్ + బోనస్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు బయోడేటాతో పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డుతో నేరుగా తే.13-2-2025, ఇంటర్ నేషనల్ లాడ్జి,SKD రోడ్, ఆదోనికి ఉ॥ 10 గం నుంచి సా॥5గం॥లోగా హాజరు కాగలరు. సంప్రదించండి: 91002 98885, 70130 54455. [NA-2789]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
70750 09185
70750 09165